# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 5 అక్టోబర్ 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీ : 08


# కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో బతుకమ్మ వేడుకల సంబరాలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (నినాదం న్యూస్)**
మ్యూజిక్ డ్యాన్స్ అండ్, ఫైనార్ట్స్ (ఎం డి యఫ్) క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు సంయుక్తంగా నిర్వహించబడినదని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు.దీనిని ఐషా బ్యూటీ లాంజ్ హన్మకొండ స్పాన్సర్ చేసిందని తెలిపారు.



ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ తెలంగాణతో పాటు యావత్ దేశమంతా ప్రకృతి, ఐక్యత, స్త్రీ బలాన్ని చాటుతున్న ప్రకృతి వర్ణాలను సంబరాలు చేసుకుంటున్నామన్నారు. కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో విద్యార్థులు తమ కిట్స్ పూలను డిజైన్ చేసి అలంకరించిన మాతా బతుకమ్మను తీసుకువచ్చారు. శారీరక దృఢత్వాన్ని పొందడం యువత భారతదేశంలో ఆరోగ్యవంతమైన పౌరులుగా మారడానికి పండుగ చాలా అవసరం. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ వి సతీష్ కుమార్, కార్యనిర్వాహక సాక్ అధ్యాపక బృందంను,మహిళా అధ్యాపకులు, విద్యార్థి బృందాన్ని బతుకమ్మ పండుగని ఘనంగా జరుపుకున్నారు విజయ వంతం చేసినందుకు శుభాకాక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అందరు డీన్‌లు, అందరు హెడ్‌లు, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్ ఎం శ్రీలత, అసోసియేట్ డీన్ ఎం నరసింహారావు, ఫ్యాకల్టీ ఇంచార్జిలు డాక్టర్ పి ఎస్ ఎస్ మూర్తి,డాక్టర్ సిహెచ్ శ్రీదేవి రెడ్డి, విద్యార్థి ప్రతినిధులు, ఎండీఎఫ్ క్లబ్ ప్రధాన కార్యదర్శులు హెచ్ శ్రీగౌరి జాహ్నవి, ఎం సాకేత్, పీఎంసీ ప్రధాన కార్యదర్శి రక్షిత్ శర్మ, ఎగ్జిక్యూటివ్ విద్యార్థి, సంఘం సభ్యులు రాహుల్, సోమ స్నేహ, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లుకున్న నిర్లక్ష్యం...

## చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు..

### చెట్ల కొమ్మలకు అనుకున్న విద్యుత్ తీగలు
### పలుమార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు
### బిక్కుబిక్కుమంటూ ఉండాల్సి వస్తుందంటూ గ్రామస్తుల ఆవేదన

**కోదాడ(అనంతగిరి)అక్టోబర్ 4, (నినాదం న్యూస్):** విద్యుత్ సరఫరాలో నష్టాలను నివారించేందుకు కరెంట్ స్తంభాలు, తీగల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. కాగా ఈ విషయంలో సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల విద్యుత్ శాఖ అధికారులు పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు అసలే వర్షాకాలం కరెంటుతో జాగ్రత్తగా ఉండాలంటూ ప్రభుత్వం ప్రజలను ఉద్దేశిస్తూ అనేక ప్రకటనలు చేస్తుంది. విద్యుత్ స్తంభాలకు గాని లెవెన్ కె.వి విద్యుత్ సరఫరా అవుతున్న పరిసర ప్రాంతాలలో జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రజలు ఎంత జాగ్రత్తగా ఉండేందుకు ప్రయత్నిస్తున్న గ్రామాలలోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్షణక్షణం భయం భయంగా గడపాల్సిన పరిస్థితి. వివరాల్లోకెళితే అనంతగిరి మండల పరిధిలోని కొత్త గోల్ తండ గ్రామంలోని 4 వ వార్డులో చెట్ల కొమ్మలకు విద్యుత్ తీగలు అనుకొని ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గాలి



దుమారం, వర్షం వచ్చినప్పుడల్లా అటువైపుగా నడవాలంటేనే సంకోసించాల్సిన పరిస్థితి. గత రెండు రోజుల క్రితం వీచిన భీకర గాలి దుమారంలో తీగల నుండి నిప్పురవ్వల సైతం రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చిన్నపిల్లలు ఆడుకునే సమయంలో ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు లోనవుతున్నారు. ఇదే విషయమై గ్రామ, మండల స్థాయి విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న వారు పెడచెవిన పెడుతున్నారు.

సమస్యపై విద్యుత్ అధికారులు స్పందించడం లేదని గ్రామస్థుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే కానీ పట్టించుకుంటారా అంటూ గ్రామస్తుల ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ కొమ్మలను తొలగించాలని వారు కోరుతున్నారు.

**పలుమార్లు చెప్పిన పట్టించుకోలేదు**

**భానోత్ శ్రీనివాసరావు, కొత్త గోల్ తండా:**



నాలుగో వార్డులో చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలకు అలుముకున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇదే విషయమై విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు.

## ఆల్ఫోర్స్ లో బతుకమ్మ సంబరాలు



**అల్వాల్, సెప్టెంబర్ 4 (నినాదం న్యూస్)** అల్వాల్ ఐటెన్షన్ రోడ్ గల ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల లో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ సంబరాలు లో సందడి చేశారు. బతుకమ్మ ఆటపాటలతో సందడి చేస్తూ నృత్యం చేశారు. తమ కళాశాలలో చదువులతోపాటు రెడ్డిర్థినీ విద్యార్థులకు అన్ని రంగాలలో రాణించేటట్టు ప్రోత్సహిస్తున్నామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి సందేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

### బైండోవర్ వుల్లంగనకు

# లక్ష ఇరువై వేల జరిమానా

**గుడుంబా అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు**

**ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్**




**భీమదేవరపల్లి అక్టోబర్ 4 (నినాదం న్యూస్):** బైండోవర్ను ఉల్లంగించి గుడుంబా విక్రయించిన నలుగురికి భీమదేవరపల్లి తహశిల్దార్ శుక్రవారం రూ.1 లక్ష 20 వేలు జరిమానా విధించారు. కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్ర మోహన్ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ తండాకు చెందిన భూక్య లక్ష్మి, తేజావత్ మీనా, భూక్య రఘు, భూక్య కనకమ్మ కొన్ని నెలల క్రితం గుడుంబా విక్రయిస్తూ పట్టుబడడంతో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ మేరకు సెప్టెంబర్ 29 న బైండోవర్ ఉల్లంఘించి గుడుంబా అమ్మకాలు మళ్ళీ చేపట్టారు. ఇటీవల మండలంలో చేపట్టిన ఎక్సైజ్ దాడుల్లో నలుగురు నిందితులు పట్టుబడ్డారు. బైండోవర్ ఉల్లంఘించిన నలుగురిని శుక్రవారం తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ముందు బైండోవర్ చేసి, ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రమోహన్ మాట్లాడుతూ మండలంలో గుడుంబా అమ్మకాలు చేపట్టే వారు స్వచ్ఛందంగా మానుకోవాలని సూచించారు. ముల్కనూర్ వడ్డెర కాలనీలో గుడుంబా అమ్మకాలు పూర్తిగా నిరోధించామని పేర్కొన్నారు. ఖాజీపేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా అమ్మకాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా గుడుంబా అమ్మకాలు జరిపితే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఇందులో ఎక్సైజ్ ఎస్సై మమత, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటి, వీరమల్లు, లాలయ్య తదితరులు ఉన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ ముగ్గురు నిందితుల అరెస్టు

**భీమదేవరపల్లి అక్టోబర్ 4 (నినాదం న్యూస్):** ఆటోలో గంజాయి తరలిస్తు పట్టుబడ్డ ముగ్గురు నిందితులను వంగర ఎస్ఐ జి.దివ్య పోలీసు సిబ్బంది, టాస్కోఫోర్స్ పోలీసులు కలిసి పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ జాతీయ రహదారిపై మంగళపల్లి హనుమాన్ టెంపుల్ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీలు చేసారు. అనుమానాస్పదంగా కనిపించిన ప్యాసింజర్ ఆటోలో తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తుల వద్ద ఉన్న బ్యాగులో సుమారు 14.70కిలోల గంజాయి గుర్తించారు. మహరాష్ట్ర జాల్నా పార్టూర్కు చెందిన ఆసరామ్ పుల్మాడీ, ఒడిషా రాష్ట్రం సేనిలిగూడ కౌరపుట్ చెందిన సుజల్, ఒడిషా చికాపూర్ బబ్లూ టాక్రే అనే ముగ్గురు నిందితులు పారిపోతుండగా పట్టుకున్నారు. కూలీ పని చేసే బతికే వీరు కుటుంబ అవసరాలకు సరిపోక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి రవాణాను ఎంచుకున్నారు. ఒడిసా లో ఫిరోజ్ అనే వ్యక్తి వద్ద ఎండు గంజాయిని తీసుకొని మహరాష్ట్రకు చెందిన అమర్, కృష్ణ కాప్పిలకు చేరవేస్తున్నట్లు నిందితులు చెప్పినట్లు తెలిపారు. పట్టుకున్న నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఇందులో వంగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**సన్మాన కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య.**



**చేవెళ్ళ అక్టోబర్ 4(నినాదం న్యూస్):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సమ సమాజ నిర్మాణానికి చదివే పునాది అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల రెవిన్యూ మల్కాపూర్ స్టేజి పక్కనున్న పద్మావతి కన్వెన్షన్ లో ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం సందర్భంగా హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్టోబర్ 5వ తేదీ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ఉపాధ్యాయులందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, అలాంటి ఉపాధ్యాయులను గుర్తించి వారిని గౌరవించడం మన బాధ్యత అన్నారు. మండలంలోని మల్కాపూర్ బస్ స్టేజీ సమీపంలోని పద్మావతి కన్వెన్షన్లో 5వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, విద్యాసంస్థల చైర్మన్ ఎ.మురళీ, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ లు గోనే ప్రతాప్ రెడ్డి, దేవర వెంకటరెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, పాండు యాదవ్, నడిమొళ్ళ శంకర్, గుండాల రాములు, పెంటయ్య గౌడ్, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన పేద విద్యార్థి

**చేవెళ్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడి కూతురు కందాడ హిందు**

**రూ.లక్ష చేయూతనిచ్చిన యువ నాయకుడు, డాక్టర్ వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల,అక్టోబర్ 04( నినాదం న్యూస్):**చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్మికుడు చేవెళ్ల వాసి కందాడ సాయన్న కూతురు కందాడ హిందు, నీట్ పరీక్షలో ఎంబీబీఎస్ – ఫ్రీ సీట్ సంపాదించింది. 720 మార్కులకు గాను 466 మార్కులు సాధించింది. వరంగల్ కాళోజి మెడికల్ యూనివర్సిటీ నర్సంపేట లో ఎంబీబీఎస్ అడ్మిషన్ పొందింది.
పేద విద్యార్థికి యువ నాయకుడు చేయూత
కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించిన పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కుమార్తె చదువు కొరకై చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి తనయుడు, బిజెపి యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నాడు. ఇందు చదువుకొరకై రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ఆర్థిక సహాయానికి సంబంధించిన నగదును శనివారం విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామపంచాయతీ లో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తూ తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించి కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఫ్రీ సీట్ సాధించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.

# ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా

**అల్కాపురి కాలనీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలసిన**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి ప్రచారం**



**కరీంనగర్, అక్టోబర్ 4(నినాదం న్యూస్ )**
రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అల్కాపురి కాలనీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 1.97 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా తమ పేరును నమోదు చేయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో 1.07 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని నరేందర్ రెడ్డి తెలిపారు...అదే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై, మెజారిటీ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకుంటారని అన్నారు.గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు రాజకీయాలకే సమయం కేటాయించారు తప్ప నిరుద్యోగులు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగులకు అండగా నిలిచి ప్రభుత్వానికి – పట్టభద్రులకు వారధిగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోవద్దని ఆయన అన్నారు. 2021 నాటికి లేదా అంతకు ముందు పట్టభద్రులై ఉన్నవారు .వచ్చే నెల నవంబర్ 6 వరకు పట్టభద్రులు ఓటరుగా ఎన్రోల్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలో తమ ప్రతినిధులు కేంద్రాలు ఏర్పాటు చేసి అందుబాటులో ఉంటారని, ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలనుకునే వారు అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు తమ ప్రతినిధులకు అందజేస్తే వారే ఆన్లైన్ లో ఎన్రోల్ చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**జిల్లా ఆర్యవైశ్య సంఘం కోఆర్డినేటర్, బిజెపి నాయకులు కన్న కృష్ణ**



కరీంనగర్, అక్టోబర్ 4(నినాదం న్యూస్ ): ఈ నెల 6న వైశ్యభవన్ లో జిల్లా వైశ్య సంఘం వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్య వైశ్య సంఘం కోర్డినేటర్ బిజెపి నాయకులు కన్న కృష్ణ తెలిపారు. ఈ రోజు ప్రెస్ భవన్ లో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశంలో కన్న కృష్ణ మాట్లాడుతూ, ఆదివారం రోజు సాయంత్రం వైశ్య భవన్ లో జరిగే బతుకమ్మ సంబరాలకు అన్ని వర్గాల మహిళలు పాల్గొనాలని, ఈ సందర్బంగా మహిళలకు సంస్కృతిక కార్యక్రమాలు పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు అలాగే పోటీలో గెలపొందిన మహిళలకు పలు వ్యాపార సంస్థలు బహుమతులు ఇస్తాయని అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో లైన్స్ క్లబ్ వైస్ చైర్మన్ చిదుర సురేష్, రాజేందర్, రవీందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డు పరిశీలన పక్కాగా ఉండాలి





- **భవిష్యత్తులో సమస్యలు రాకుండా అన్ని వివరాలను పొందుపరచాలి**
- **ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు ను పరిశీలించిన జిల్లా స్పెషల్ అధికారి దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ శశాంక**
- **దేరంపల్లి శంకర్పల్లిలో డిజిటల్ కార్డు పరిశీలన**

**చేవెళ్ల అక్టోబర్ 04 (నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సభ్యుల ప్రక్రియ పక్కాగా ఉండాలని రంగారెడ్డి జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ శశాంక ర్కొన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు భాగంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని దేవరంపల్లి గ్రామం, శంకర్పల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఒక వార్డును ఎంపిక చేసుకుని, శుక్రవారం, జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ శశాంక,స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, ప్రాజెక్టు ఆఫీసర్లు, డివిజన్ అధికారి సాయిరాం ఎమ్మార్వో కృష్ణయ్య తో కలిసి తనిఖీ చేశారు. గ్రామంలో 168 కార్డులు ఉండగా అందులో 88 కార్డులు పరిశీలన పూర్తయ్యాయని, తెలిపారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో, కుటుంబ సభ్యుల మొత్తం వివరాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డులో తప్పులు సవరణతోపాటు, కుటుంబ సభ్యుల వివరాలు, పెళ్లి అయ్యి అత్తారింటికి వెళ్లిన ఆడపడుచుల, పేరును తొలగింపు, కొత్తగా పెళ్లయిన ఆడపిల్లల పేర్లను పొందుపరచడం, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని వివరాలను కార్డులో పొందుపరుస్తారని,డిజిటల్ ఫ్యామిలీ కార్డులో యజమానిగా ఇంటి మహిళనని పేరే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేద సీడ్స్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు



**చేవెళ్ల, అక్టోబర్ 04 (నినాదం న్యూస్ ):** వేద సీడ్స్ పత్తి విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని వేద స్వీడు పత్తి విత్తనాల కంపెనీ జిఎం రమేష్, కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం టంగుటూరు గ్రామంలో వేదా సీడ్ పత్తి విత్తనాలను వేసిన రైతులతో కలిసి వేద సీడ్ కంపెనీ బృందం పంట పొలాలను సందర్శించారు. శంకర్పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన రాజు, అనే రైతు వేద సీడ్స్ చంద్ర గోల్డ్ పత్తి విత్తనాల కాపు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు రాజు మాట్లాడుతూ వేద సీడ్ చంద్ర గోల్డ్ పత్తి విత్తనాలను కొనుగోలు చేసి నాలుగు ఎకరాలలో తన పొలంలో వేశానని, పత్తి మొక్కలు 80 నుంచి, 110 కాయలు కాపు కాయ చాయని ఆనందం వ్యక్తం చేశారు. అధిక వర్షాలకు తట్టుకున్న పత్తి మొక్కలు కూడా 20 నుంచి 30 కాయల కాపు కాషాయని అన్నారు.

వేద సీడ్ పత్తి చేను ను చుట్టుపక్కల గ్రామాల రైతులు ఇక్కడకు వచ్చి వేద సీడ్స్ వారి డాక్టర్ చంద్ర గౌడ్ పత్తి రకాన్ని చూసి మంత్రము గ్ధులవుతున్నారు. కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది జిఎం పి రమేష్ ఏ ఎమ్ కృష్ణారెడ్డి ఆర్ఎం ఏ చెన్నయ్య సంగారెడ్డి జిల్లా ఎంప్లాయి వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రజల్లో చెరగని జ్ఞాపకం: ఇంద్రారెడ్డి

**-జయంతి వేడుకలు నిర్వహించిన, ప్రజా ప్రతినిధులు**

**-ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా.. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 4(నినాదం న్యూస్):** చేవెళ్ల గడ్డపై చెదిరింది ముద్ర వేసి, ప్రజల గుండెల్లో చిరస్మనీయుడుగా నిలిచిన మహనీయుడు ఇంద్రారెడ్డి అని ఆశయ సాధనకు కృషి చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మాజీ హెూం మంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా చేవెళ్ల మండలంలోని చేవెళ్ల, కౌకుంట్ల స్టేజి, ఖానా పూర్ స్టేజి వద్ద స్వర్గీయ ఇంద్రన్న విగ్రహాల వద్ద, కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రన్న సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ. చేవెళ్ల ప్రజల్లో చెరగని ముద్ర ఇంద్రారెడ్డి అని అన్నా రు. ఉస్మానియా ఉద్యమ కెరటంగా చేవెళ్ల ప్రజల ముద్దు బిడ్డగా తెలంగాణ టైగర్ గా తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం పరితపించిన స్వర్గీయ ఇంద్రన్న ఎప్పటికి ప్రజల మనసుల్లో అమరులేనని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఇంద్రారెడ్డి ఎంతో కృషి చేశారని ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్వైస్ ఎంపీపీ కర్నె శివప్ర సాద్, బిజెపి యువ నాయకులు మల్గారి వైభవ్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, విగ్నేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, తెలుగు నవీన్, నరేందర్,ఏఎంసీమాజీ వైస్ చైర్మన్ నర్సింలు,మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు శేరి రాజు, వివిధ పార్టీల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు








చేవెళ్ల అక్టోబర్ 04(నినాదం న్యూస్):

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక, బతుకమ్మ పండుగ అని చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డి అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్రీయ కాలమంచ్ ఆధ్వర్యంలో చేవెళ్ళ నగరంలో వీరయ్య ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డి, ఏబీవీపీ విభాగ కన్వీనర్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా మహిళలకు ప్రాముఖ్యత బతుకమ్మ పండుగ ఉంటుంది, మన దేశ సంస్కృతి లో గోవుని గోమాత, భూమిని భూమాత, అన్నం ని అన్నపూర్ణ దేవి మాత , చదువును చదువుల తల్లి సరస్వతిగా పైసలను లక్ష్మీదేవిగా కొలుచుకుంటాం అనీ అన్నారు . దేవుడికి పూజ చేయడానికి పూలు ఉపయోగిస్తారు కానీ మన తెలంగాణ రాష్ట్రంలో పువ్వులను సైతం పూజిస్తూ ప్రత్యేక పండుగ మనము రంగురంగులు పువ్వులు పేర్చి వేరు వేరు పేర్లతో గౌరమ్మని కొలువు తీర్చి 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుటా మని అన్నారు.ఈ కార్యక్రమం లో శంషాబాద్ జిల్లా కన్వీనర్ తెలగమళ్ళ చందు , చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్, ప్రశాంత్, అనిల్, హరికృష్ణ ,ఆకాష్ ,శివ కిషోర్ ,విజయ్, హరీష్, హరికృష్ణ, శివ కుమార్, అశ్విని, ప్రవళిక, పల్లవి, వైష్ణవి, పూజిత, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాధవి.



**కొల్చారం అక్టోబర్ 4(నినాదం న్యూస్ ):** మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాధవి శుక్రవారం సందర్శించారు. కళాశాలలో రికార్డులను పరిశీలించారు. క్వార్టర్లీ ఎగ్జామ్స్ గురించి ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడారు. అన్యువల్ ఎగ్జామ్స్ లో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి సిబ్బంది అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. కళాశాల సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపల్ హేమచందర్, కళాశాల సిబ్బంది అశ్విన్ కుమార్, యాదయ్య, భరత్ కుమార్, గంగ, శోభ, రాధిక, చంద్రశేఖర్, శ్రీనివాస్, నవీన్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

## సహారా సహకార కంపెనీ, పంట పొలాల్లో మందుల ప్రదర్శన



**చేవెళ్ల అక్టోబర్ 04 (నినాదం న్యూస్ ):** సహారా సహకార వారు పంట పొలాల్లో మందుల ప్రదర్శన, చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మం డలం టంగుటూరు గ్రామంలో రైతుల సమక్షంలో పంట పొలాలపై మం దును ప్రదర్శించారు. అనంతరం సహారా సహకార కంపెనీ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ పత్తి పంటలో వచ్చే పేను బంక, పచ్చ దోమ, పిండి నల్లి , ఎర్ర నల్లి , మరియు పురుగుల నివారణకు ప్రతి పంటకు కావాల్సిన మందులను మా కంపెనీ అందించడం జరుగుతుం దని, మా యొక్క కంపెనీ మందు వాడిన ప్రతి రైతు అధిక దిగుబడిన సాధించడం జరుగుతుంది. కంపెనీ యొక్క సిబ్బంది ప్రతి రైతుకు అందుబాటులో ఉండి సలహాలను అందిస్తూ రైతు నేస్తం గా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు రావ డం సంతోషకరంగా ఉందని సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహారా సహకార కంపెనీకి సంబంధించిన సిబ్బంది రాములు, రవికుమార్, శ్రీను, సంతోష్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ఫేక్ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించి**

## సొమ్ము చేసుకుంటున్న ముఠా అరెస్ట్

**బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి ఫేక్ డాక్యుమెంట్లు బాగోతం**

**ప్రధాన సూత్రధారి బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పద్మజ రెడ్డి తో పాటు మరో ఐదుగురిని అరెస్టు.**




**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 7 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (నినాదం న్యూస్):** అధికారులను బురిడీ కొట్టిస్తూ ఫేక్ ల్యాండ్ డాక్యు మెంట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్న ముఠా ను జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన ఘటనలో కుత్బుల్లాపూర్ బి అర్ ఎస్ పార్టీ నాయకురాలు పద్మజ రెడ్డి ప్రధాన నిందితురాలనీ పోలీసులు తెలిపారు.గత కొంత కాలంగా బ్రతికున్న వారిని చనిపోయినట్లు గా చిత్రీకరిస్తూ,వారి పేర్లతో ఉన్న భూములపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న పద్మజ అనే మహిళతో పాటు మరో ఐదుగురు.. ప్రేమ్ కుమార్(37),గగనం నరేంద్ర(25), వట్రం రవి శంకర్(38),మేకల హరీశ్ (36),రేపాక కరుణాకర్(34) నిందితుల ముఠా ను పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుండి ఆదార్ కార్డు, మాడీఫికేశన్ మిషన్, ఫేక్ డాక్యుమెంట్లు స్వాదీన పరుచుకుని రిమాండ్ కు తరలించారు. గతంలో వీరిపై రాచకొండ,హైదారాబాద్,సైబరాబాద్ మూడు కమిషనరేట్ల లోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాలా నగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో నిందితుల వివరాలను డీసీపీ సురేష్ కుమార్ వెల్లడించారు.

పద్మజా రెడ్డితో పాటు ఈముఠా సభ్యులు ఎంతోమందిని బెదిరించినట్లుగా, ఎన్నో అక్రమాలు చేసినట్లుగా, సమాచారం ఉన్నదని డిసిపి తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కూడా అధికారులతో సంబంధాలు పెట్టుకుని ఇంతకాలంగా దందా నడిపినట్లుగా తెలుస్తుందని డిసిపి వివరించారు.